పాలగిరి వేణు

# యాదృచ్ఛికం

**దివాకర్ ఫోన్‌లో మాట్లాడి పని అయిపోతుందన్నాడు. ఇదేమిటి మరీ మరిచిపోయాడా ఏమిటి ? అయినా వివరంగా చెప్పినాకూడా, దివాకర్ అనే శాల్తీ తనకు తెలియదన్నట్లుగా చెప్పాడు. అనవసరంగా ఆటోలో వచ్చాను. డబ్బు దండగయింది. రేపైనా తప్పక రిజర్వు చేయించాలి.**

సాయంకాలం నాలుగున్నర దాటింది... ఫైల్సు సర్దేసి ఇళ్ళకు వెళ్ళేందుకు సంసిద్ధులవుతున్నారు స్టాఫంతా. క్యాష్‌బుక్ క్లోజ్‌చేసి క్యాష్‌ను లెక్కపెడుతున్నాను. క్యాష్ సరిపోయింది. అక్కౌంటెంట్‌గారు 'చెక్' చేశారు. క్యాష్ బాక్సును సేఫ్‌లో వుంచి తాళాలువేశాను.

క్యాష్‌రూంనుండి వస్తూంటే, "శేఖర్! నీకు టెలిగ్రాం వచ్చింది" అంటూ టెలిగ్రాంను అందించాడు రాంబాబు. మా అబ్బాయి బారసాల 16వ తేదీనట.... రెండురోజులు ముందుగా రమ్మని బెంగుళూరునుండి మా మావగారిచ్చిన టెలిగ్రాం. రాంబాబుతో యీ సంగతి చెప్పాను.

"మరి...ఎప్పుడెళుతున్నావ్ ?"

"అదే ఆలోచిస్తున్నాను...."

"దీంట్లో ఆలోచించేదేముంది ? ఈరోజు గురువారం. రేపు ఒక్కరోజు శెలవుపెడితే ఓ నాలుగు రోజులు శెలవ కలిసొస్తుంది. ఇక్కడుండి చేసేదేముంది. ఈరోజే చెక్కెయ్"

"అవుననుకో! ఎలా వెళ్ళడం ? ఏదో గూడ్సు బండికి మహబూబ్‌నగర్ దగ్గర 'డిరైల్‌మెంట్' జరిగిందట....అందుకని వెంకటాద్రి, సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌లు రద్దు చేశారని...మధ్యాహ్నం ప్రాంతీయ వార్తల్లో విన్నాను. బస్సులో వెళదామంటే 'రిజర్వేషన్' వుండి తీరాలి...."

"రాంబాబుగారూ ! ఈరోజు రాత్రికి మీరు మా యింటికి తప్పకుండా రావాలి" అంటూ ప్రక్క సెక్షన్నుండి వచ్చాడు దివాకర్.

"తప్పకుండా వస్తానయ్యా బాబూ!" అంటూ రాంబాబు, నా ప్రక్కనున్న కుర్చీని చూపించి దివాకర్‌ను కూచోమని సైగచేశాడు.

"శేఖర్‌గారు యీమధ్య కనబడటంలేదు" అంటూనే దివాకర్ నా ప్రక్కన కూచున్నాడు.

ఏం చెప్పాలో తెలియక చిరునవ్వుతో సమాధానం చెప్పాను.

"దివాకర్ సాబ్ శేఖర్ ఏక్ పరేషాన్‌మే పడ్‌గయా" అంటూ నా ప్రయాణం గురించి విశదీకరించి చెప్పాడు రాంబాబు.

"పరేషాన్ హోనేకా బాత్ కిదర్ హై... నా స్నేహితుడొకడు బస్ డిపోలో పనిచేస్తున్నాడు. ఇప్పుడే ఫోన్‌చేసి మాట్లాడుతాను... మీరు వెళ్ళేది ఖాయంచేస్తాను"

అయితే ఈ రాత్రికే వెళ్తాడు. మీ ఫ్రెండ్‌కు ఫోన్ చేయండి"

"అచ్ఛి బాత్, అభీ ఫోన్ కరింగే" అంటూ జేబుల్లోంచి చిన్న డైరీ తీశాడు. నెంబరు వెతికాడు. రాంబాబు టేబుల్ మీదున్న ఫోన్లో కలపాడు మనిషి దొరికాడు. అవీ ఇవీ ఓ రెండు నిమిషాలు మాట్లాడి నా ప్రయాణం సంగతి చెప్పాడు. "బహూత్ షుక్రియా" అంటూ ఫోన్ పెట్టేశాడు దివాకర్.

"శేఖర్ సాబ్ ! ఆప్‌కా కామ్ హోగయా. నా ఫ్రెండు పేరు 'రాజేషం'. మీరు వెళ్ళే బస్సు టయానికి అతను డిపోలో వుంటాడు. మీ పేరు కూడ చెప్పాను. మీరు వెళ్ళి నాపేరు చెప్పండి. సీటు యిప్పిస్తాడు. సరేనా"

"మెనీ థ్యాంక్స్ దివాకర్ సాబ్"

"నే వెళ్తున్నా రాంబాబు సాబ్ ఈ రాత్రికి మీరు తప్పకుండా రావాలి" అంటూ మా దగ్గర శెలవు తీసుకొని వెళ్ళిపోయాడు.

"వాళ్ళింటి ప్రక్కన ఖాళీ జాగా వుందట. నన్ను కొనమంటున్నాడు. దాని గురించిమాట్లాడేందుకు నన్ను రమ్మంటున్నాడు" అంటూ రాంబాబు "ఇక వెళ్దామా" అంటూ సైకి లేచాడు. నేను ఓ మూడురోజులు సెలవు గీకేసి అక్కౌంటెంటుగారికి క్యాష్‌తాళాలు అప్పచెప్పాను.

"సరే, నే వెళ్తా శేఖర్. విష్ యూ ఎ హ్యాపీ జర్నీ" అంటూ రాంబాబు సికింద్రాబాద్ స్టేషన్ బస్సెక్కి వెళ్ళిపోయారు. నేను సనత్‌నగర్ బస్సెక్కి "క్వార్టర్స్" చేరుకున్నాను. అప్పటికే ఆరు అయింది. బట్టలు ఓ సూట్‌కేస్‌లో సర్దేసి, ఇంటికి తాళం పెట్టి బస్సుడిపో వెళ్ళేందుకు "ఎర్రగడ్డ" స్టాప్‌లో నిలబడ్డాను. బస్సులు రావటం లేదు వస్తున్నా నిండి వున్నాయి. ఆరుంపావు దాటింది. నేవెళ్ళవలసిన బస్సు ఏడు గంటలకు బయలుదేరుతుంది బెంగుళూరుకు. ఇక లాభం లేదనుకొని ఆటోలో బయలుదేరాను. "బస్ స్టేషన్" చేరేసరికి సరిగ్గా ఏడు గంటలయింది.


'స్పాట్'లో బెంగుళూరు బస్ వుంది బస్ నిండా ప్రయాణీకులు, కంట్రోల్ రూమ్‌వైపు పరుగెత్తాను. 'కంట్రోలర్' ఏదో ఛార్ట్ చూస్తున్నారు. అతడిముందు ఓ పది మంది దాకా మూగి వున్నారు.

"సార్ !"

తలెత్తి చూశాడు. కాని ఛార్ట్‌లోకి నిమగ్నుడయ్యాడు. 'రాజేష్' అంటూ "ఐడెంటిటీ నేమ్ ప్లేట్" అతడి షర్టు జేబుకు వుంది.

"సార్ !" ఈసారి కొంచెం గట్టిగా అన్నాను.

"సాయంకాలం దివాకర్‌సాబ్ మీకు ఫోన్




చేసి చెప్పారు. నేను బెంగుళూరు వెళ్ళాలి.

"అయితే నన్నేం చేయమంటారు?"

"ది....వా....క....ర్...."

"దివాకర్ ఎవరండీ నాకు ఫోన్ చేయడానికి...."

"ఎలక్ట్రిసిటీ బోర్డులో పని చేస్తున్నాడు."

"ఎవడెక్కడ పని చేస్తే నాకెందుకు?.... చూడండీ? మీలాగే వీళ్ళందరూ బెంగుళూరు వెళ్ళవలసిన వాళ్ళే. నాలుగు సీటకై రిజర్వేషన్ కాన్సిల్ అయింది. ఛస్తున్నా ఎవరికివ్వాలని. ఇంతలో మీరొకరు?...." అంటూ నా మీద విసుగు చూపిస్తున్నాడు కంట్రోలర్ రాజేష్.

"సార్! రేపు నాకు ఇంటర్వ్యూ వుంది."

"అయ్యా? రేపొద్దుటే మా మరదలి పెళ్ళి రెండు సీట్లు న్వండి."

"బాబూ! మా తమ్ముడికి సీరియస్‌గా వున్నదని ఈ సాయంకాలం టెలిగ్రాం వచ్చింది.

అంటూ ఆ పదిమంది తలో కారణాన్ని చూపి సీటకై ప్రయత్నిస్తున్నారు. వాళ్ళ కారణాముందు నాది చిన్నది. అందుకని యిక ప్రయత్నించలేదు. అర్థించనూ లేదు అయినా....

"అయితే" అంటూ చివరిసారిగా ప్రయత్నం.

"చూడయ్యా సామీ!.... నన్ను విసిగించకు. దయచేసి మీరెళ్ళొచ్చు" అంటు నావైపు చిరాగ్గా చూశాడు.

వచ్చేవారమే

ఆంధ్రభూమి
సచిత్రవారపత్రిక

జన్మదిన ప్రత్యేక సంచిక
కొన్ని ఆకర్షణలు

* కథల పోటీ బహుమతి కథలు
* 'డుండర్ కుంపెన్'
  - జయదేవ్, ఎల్యూనారాయ ణావ్‌ల కార్టూన్ సీరియల్ ప్రారంభం




* 'అహా నా పెళ్ళంటా'
  సత్యమూర్తి కార్టూన్ కథ
* పాపం పాపనాశనం
  - శంకు కార్టూన్ కథ
* కార్టూనిస్టుల మహాసభ
  - సాయి కృష్ణప్రసాద్
* 'నేనూ-చిట్టీ'
  - మల్లిక్ ఫొటో చిట్టికథ
* ఉత్తరాయణం
  - బొవిగల సుకుందరావు
* పెళ్ళిచూపులు
  - ఎవిఎమ్
* నమ్మకురా చెడేవు
  - జయబాబు రాజకీయ బేతాళ కథ

ఇంకా ఎన్నో కార్టూన్ కథలు. విశేషాలు

ఎక్కువ పేజీలు వెల రు 2-50



## ఏడుపు

"ఎందుకిలా ఏడుపు ముఖం పెట్టావు?" అడిగాడు రాజేంద్రని సురేంద్ర.

"పేకాటలో రెండు వేలు పోగొట్టుకున్నాను" చెప్పాడు రాజేంద్ర.

"అమ్మో.... రెండు వేలే." ఆశ్చర్యపోయాడు సురేంద్ర.

"ఘోరం ఏమిటంటే దాంట్లో వదిరూపాయలు కాష్ కూడా వుంది..." చెప్పాడు రాజేంద్ర.

— కె గోపాలకృష్ణ గుప్తా (ఆత్మకూరు)

---

నేను అక్కడినుంచి అసహనంగా కదిలాను.

దివాకర్ ఫోన్‌లో మాట్లాడి పని అయిపోతుందన్నాడు. ఇదేమిటి మరీ. మరిచిపోయాడా ఏమిటి? అయినా వివరంగా చెప్పినా కూడా, దివాకర్ అనే శాల్తీ తనకు తెలియదన్నట్లుగా చెప్పాడు. అనవసరంగా ఆటోలో వచ్చాను, డబ్బు దండగయింది. రేపైనా తప్పక రిజర్వు చేయించుకోవాలి.

"కోటీ" వరకు నడిచాను. "కామత్"లో భోజనం చేశాను. సుల్తాన్ బజార్ హడావిడిగా తిరిగే జనం, దారికడ్డంగా షాపులు, పశువులు. "ఒన్ వే ట్రాఫిక్" అధిగమించి నడిచే రిక్షాలు ఆటోలు దాటుకుంటూ ముందుకు నడిచాను. పరమేశ్వరిలో "ది బ్లూ లాగూన్" పిక్చర్ చూడాలి. క్యూ చాలా పెద్దదిగా వుంది. టికెట్లు దొరుకుతాయనే నమ్మకంకూడ లేదు. తిరిగి కోటికి వచ్చేసాను. బస్సులో యిల్లు చేరుకొనేసరికి రాత్రి పదిన్నర దాటింది.

ఉదయం ఎనిమిదిన్నరకు నిద్రలేచాను.... రిజర్వేషన్ కోసం బస్‌డిపో కెళ్ళాలంటె బద్ధకంగావుంది.... ఆఫీసునుండి ఎవరైనా పంపాలి.........

ఆఫీసుకెళ్ళాను.... నన్ను చూసి రాంబాబు ఆశ్చర్యపోయాడు.

"అదేంటి? రాత్రి వెళ్ళలేదూ?...."

జరిగిన సంగతి చెప్పాను. దివాకర్‌ను

# స్నేహలత

• సుధ

బి.యస్సి. పుస్తకాలు చదవడం, సంగీత చిత్రకళ ప్రతి తిఅ ధన అభిరుచులు. కేరాఫ్ బి శ్రీనివాసరావు. ఇంటి నెం 4-10-17(3) ద్వారకవీధి విజయనగరం-531201.

• బి గోపాలకృష్ణ

బి.ఎ ప్రథమ వయస్సు 17సం॥లు పత్రికా పఠనం సినిమాలు చూడడం హాబీలు దూరి ఎల్లారెడ్డి-508140 మహబూబ్‌నగర్ జిల్లా

• ఆర్ పద్మ

ఇంటర్ వయసు 16 సం॥లు స్టాంపుల సేకరణ ప్రకృతి ఆరాధన కలం స్నేహం హాబీలు కేరాఫ్ ఆర్ పద్మావతి పోసలి కాలనీ ఆదోని ఆర్ట్సు అండ్ సైన్సు కాలేజీ ఎదురు ఆదోని 518302

• బి జ్యోతికుమారి

ఇంటర్ ద్వితీయ వయసు 17 సం॥లు స్టాంపుల సేకరణ సినిమాలు చూడడం. కలంస్నేహం. హాబీలు కేరాఫ్ ఆర్. పద్మావతి పోసలి కాలనీ ఆదోని ఆర్ట్సు అండ్ సైన్సు కాలేజి ఎదురుగా. ఆదోని-51 302

• పి. సాంబశివరావు

బి.యస్సి ప్రథమ. వయసు 22 సం॥లు సినిమాలు చూడడం కలం స్నేహం, ఫొటోగ్రఫీ హాబీలు పి. జి. హోసలి, రూం నెం. 55 వలీవసాహు కళాశాల. రాజేంద్రనగర్ హైద్రాబాదు-500030

• పి. హెచ్. రేవతి

ఎస్.ఎస్.సి వయసు 18 సం॥లు కలం స్నేహం, నవలలు చదవడం హాబీలు డాక్టర్ సి. హెచ్ ఉమామహేశ్వరరావు ఫైర్ స్టేషన్ దగ్గర మెయిన్ రోడ్ సూర్యాపేట-508213

• యం. విజయవాణి

ఇంటర్ ద్వితీయ. వయసు 16 సం॥లు సినిమాలు చూడడం, పాటలు పాడడం. కలం స్నేహం హాబీలు కేరాఫ్ ఆర్. పద్మావతి పోసలి కాలనీ ఆర్ట్సు అండ్ సైన్సు కాలేజీ ఎదురుగా. ఆదోని 518302

• జి ఫణిబాబు

వయసు 22 సం॥లు ఇంటర్ పుస్తకాలు చదవడం, సినిమాలు చూడడం హాబీలు. కేరాఫ్ వెన్నెల పూర్ణచంద్రరావు కొలకలూరు పోస్ట్. దుగ్గిరాల తాలూకా. గుంటూరు జిల్లా

• యూసి పలీం

వయసు 19 సం॥లు బి.ఇ. సినిమాలు చూడడం, పత్రికా పఠనం కలం స్నేహం హాబీలు ఇంటి నెం. 3-26-59 ఒలిపురం ...కాకు-4

• యం రత్నకుమార్

ఇంటర్ వయస్సు 26 సం॥లు కలం స్నేహం పత్రికా పఠనం కథలు రాయడం హాబీలు కేరాఫ్ శ్రీ పంతులు నాయుడు ఇడ్ ఎ హెచ్ గరల్స్ హైస్కూల్, గూడూరు నెల్లూరు జిల్లా.

• సిహెచ్. గంగాధర్

బి.ఎ వయస్సు 19 సం॥లు పాటలు పాడడం. నవలా పఠనం హాబీలు ఇంటి నెం. 5 6 46. బోయమ్మవాడ జగిత్యాల్ 505327, కరీంనగర్ జిల్లా

• యస్ బాలబ్రహ్మగుప్త

బి.కాం ప్రథమ. వయసు 19 సం॥లు పుస్తకాలు చదవడం క్రికెట్ కామెంటరీ వినడం సినిమాలు చూడడం హాబీలు ఎద్దరిగి పోస్ట్, కర్నూలు జిల్లా.

• ఆర్ కోటేశ్వర్

బి.యస్సి (ద్వితీయ). వయసు 18 సం॥లు కలం స్నేహం. చెస్ ఆడడం. కామెంటరీ వినడం హాబీలు ఇంటినెం. 3-7-35/బి వావిలాలపల్లె. కరీంనగర్-505002.

• వి రాజేంద్రప్రసాద్

ఎస్.ఎస్.సి. వయసు 18 సం॥లు. రేడియో కార్యక్రమాలు వినడం. సినిమాలు చూడడం. క్రికెట్ కామెంటరీ వినడం హాబీలు. ఇంటి నెం. 6 109 విజయలక్ష్మి టాకీస్ ఎదుట. అరుణాచలం వీధి స్టోన్ హౌస్ పేట, నెల్లూరు-524002

• ఆర్. పీలంరెడ్డి

హిందీ పండిట్. వయస్సు 19 సం॥లు. సినిమాలు చూడడం, ఫొటోగ్రఫీ నవలా పఠనం ఇష్టాలు. వివేకానంద పాఠశాల, నల్లగొండ-508001.

• ఎ. శాతా

వయసు 20 సం॥లు. బి. ఎ. కవితలు రాయడం, పుస్తక పఠనం. కలం స్నేహం అభిరుచులు. గడేహోత్తూరు-515882 వయా ఉరవకొండ.

• కె. మల్లికార్జున

బి.కాం. వయసు 23 సం॥లు. పాప్ మ్యూజిక్. కలం స్నేహం. పుస్తక పఠనం హాబీలు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ట్రేడర్స్. యమ్మిగనూరు.

• బి లక్ష్మి

బి.ఎ. వయసు 20 సం॥లు. పుస్తక పఠనం, సినిమాలు చూడడం ఇష్టాలు. ఇంటి నెం. 93/6 బెంగుళూర్ రోడ్, బళ్ళారి.

• పి. శేషగిరిరావు

ఇంటర్. వయసు 28 సం॥లు రేడియో వినడం, సినిమాలు చూడడం హాబీలు. 22-51-19, టౌన్‌హాల్ రోడ్. విశాఖపట్నం-1. ❋

---

కలిపించి వివరంగా చెప్పాడు రాంబాబు

"అలా జరగదు శేఖర్‌సాబ్ మా ఫ్రెండు అలాంటివాడుకాడు. ఎక్కడో పొరపాటు జరిగివుండాలి. ఒక్క నిముషం ఆగండి ఫోన్ చేసి కనుక్కుందాం." అంటూ దివాకర్ బస్‌డిపోకు ఫోను చేశాడు. అక్కడ ఫోనెత్తింది రాజేషమే.

"ఐసా! మైతో నైదేఖా! ఆజ్ కా అక్బార్ మే... క్యాహై ...హమారా దోస్త్‌కు సౌనాల్ హై....బహుత్ బహుత్ షుక్రియా..." అంటూ ఫోన్ పెట్టేశాడు.

దివాకర్ చెప్పిన సారాంశమిది.

డిపోలో యిద్దరు కంట్రోలర్స్ దాదాపు ఒకేపేరుతో వున్నారట. ఒకతను రాజేషం ఇంకొకతను నిన్న రాత్రి కలిసి చూసిన రాజేష్ దివాకర్ స్నేహితుడైన రాజేషంను ఏదో ఆఫీసు పనిమీద ముషీరాబాద్ ఆఫీసుకు పంపారట స్టేషన్ కంట్రోలర్. బెంగుళూరు బస్సు టైమింగ్‌లో తనపని రాజేష్‌కు ఒప్పచెప్పి ముషీరాబాద్ ఆఫీసుకు వెళ్ళాడట రాజేషం ఆ హడావుడిలో నా సంగతి, నా ప్రయాణం సంగతి మరిచిపోయాడట. క్షమించమని చెప్పూ... రాజేషం యింకో సంగతి చెప్పాడు. నేను వెళ్ళిన ఏడుగంటల బస్సు కర్నూలుకు రెండుకిలోమీటర్లముందు, అదుపు తప్పి, ఓ పెద్ద గోతిలో పడిందని ఓ పదిమంది మరణించారని. ఓ పదిమంది పరిస్థితి ఆందోళనకరంగా వుందని, చాలామందికి గట్టి దెబ్బలే తగిలాయని, నా ఆయుష్షు గట్టిదని. నేను వెళ్ళందాని అభినందలను అందచేశాడు రాజేషం. దివాకర్ ద్వారా....రాంబాబు, దివాకర్ మధ్యాహ్నం 'లంచ్' అన్నపూర్ణలో యివ్వాలని కోరారు. ఏదో పార్టీ నెపంగా మిగతా 'కొలీగ్స్' అందరూ 'కంగ్రాట్స్' తెలిపారు.

అయినా :...

నన్ను రక్షించింది........ నేను చూడని రాజేషమా లేక నన్ను విసుక్కున్న రాజేషా...

ఆ యిద్దరికి మనసులోనే కృతజ్ఞతలు అర్పించాను. ❋